ప్రజాశక్తి

శుక్రవారం 26 జులై 2024 | 8 పేజీలు




ఎన్‌టిఆర్ | కృష్ణా

ప్రజల సంతృప్తే ప్రధానం

- వీఎంసి నూతన కమిషనర్ ధ్యానచంద్ర
- ప్రధాన కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల సంతప్తే తనకు ప్రధానమని విజయవాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర అన్నారు. వీఎంసి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబరల్లో గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజల సంతప్తే ప్రధానంగా, ప్రజల యోగక్షేమాలే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. పారిశుధ్య నిర్వహణలో జాతీయ ప్రమాణాలతో మెరుగుపడేలా చూస్తానన్నారు. ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరాకు కృషి చేస్తానని తెలిపారు. సైడు డ్రైన్లలో తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. వాడకంలో ఉన్న నీటిని కూడా సివేజ్ ట్రీట్మెంట్ ద్వారా మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. పచ్చదనాన్ని మరింత పెంచి కాలుష్యాన్ని నివారిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాజెక్టులను సక్రమంగా అమలయ్యేలా చూస్తామని తెలిపారు. తనకు విజయవాడ నగరం కొత్తకాదని, ఐదేళ్లు ఇక్కడ సబ్ కలెక్టర్‌గా పని చేశానని గుర్తుచేశారు.

మేయర్‌ను కలిసిన నూతన కమిషనర్

వీఎంసి నూతన కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర బాధ్యతలు స్వీకరించిన అనంతరం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా (మిగతా 2లో)



మేయర్ భాగ్యలక్ష్మిని కలిసిన కమిషనర్ ధ్యానచంద్ర

నేడు 'కేంద్ర బడ్జెట్ - వ్యవసాయ, గ్రామీణ పేదలపై ప్రభావం'పై రాష్ట్రస్థాయి చర్చా వేదిక

ప్రజాశక్తి - విజయవాడ : ఎపి రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన శుక్రవారం ఉదయం 11 గంటలకు నగరంలోని గవర్నరుపేట రాఘవయ్యపార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ రెండో అంతస్తులో (ఎంబి విజ్ఞాన కేంద్రం పక్కన) "కేంద్ర బడ్జెట్ – వ్యవసాయ, గ్రామీణ పేదలపై ప్రభావం" అన్న అంశంపై రాష్ట్రస్థాయి చర్చా వేదిక జరుగుతుందని ఆయా సంఘాల నేతలు కె.ప్రభాకరరెడ్డి, ఎం.హరిబాబు, వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ చర్చా వేదికలో ప్రధాన వక్తలుగా ప్రముఖ ఆర్థిక రంగ విశ్లేషకులు డి.పాపారావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు పాల్గొంటారని తెలిపారు. వివిధ రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.

వచ్చే జూన్‌కు విమానాశ్రయం టెర్మినల్ పూర్తి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

ప్రజాశక్తి - గన్నవరం : విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయం టర్మినల్ నిర్మాణాన్ని వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. గురువారం లోక్‌సభలో మచిలీపట్నం ఎంపి బాలశౌరి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. విజయవాడ నుంచి ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచే విషయంలో ఆయా సంస్థలే నిర్ణయం తీసుకుంటాయన్నారు. రాష్ట్రం నుంచి దేశవ్యాప్తంగా కనెక్టివిటీ పెంచాలని కోరారు. దేశంలోని ప్రధాన నగరాలకు విమానాల రాకపోకలతోపాటు ఇప్పటికే కొనసాగుతున్న ప్రాంతాలకు సర్వీసులు పెంచాలని ఎంపీ బాలశౌరి విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. విజయవాడ విమానాశ్రయ విస్తరణ పనులు 2020 జూన్లో ప్రారంభించినట్లు వెల్లడించారు. రూ.611 కోట్లతో పనులు ప్రారంభించగా, కరోనా, రాష్ట్రంలోని ఇతర కారణాలతో పనులు ఆలస్యమయ్యాయని వివరించారు. నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభించక కూడా ఆలస్యం జరిగిందన్నారు. పదేళ్లలో పౌరవిమానయాన రంగ మౌలిక వసతులు అభివద్ధి చెందాయని, పదేళ్ల క్రితం రైల్వేశాఖకు డిమాండ్ ఉండేదని, ప్రస్తుతం విమానయాన రంగానికి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్లో ప్రతి సభ్యుడు విమానాశ్రయం అడిగే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. విజయవాడ నుంచి ముంబయికి గతంలో ఉన్న రెండు సర్వీసులను పునరుద్ధరించాలని బాలశౌరి కోరారు. అలాగే విజయవాడ నుంచి ఢిల్లీ, కోల్‌కతా, ముంబయికి విమానాలు నడపాలని కోరారు. ఢిల్లీ నుంచి విశాఖ, తిరుపతికి సర్వీసులు పెంచాలని కోరారు. విమాన సర్వీసుల పెంపులో మంత్రిత్వశాఖ జోక్యం చేసుకునే అధికారం లేదన్న కేంద్రమంత్రి.. డిమాండ్, (మిగతా 2లో)

మహానాడు జంక్షన్ - నిడమానూరు ఫ్లైఓవర్‌పై కేంద్రమంత్రి గడ్కరీకి ఎంపి శివనాథ్ వినతి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోనే అతి పెద్ద ఫ్లైఓవర్‌గా 16వ నెంబర్ జాతీయ రహదారిపై మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు రైల్వే బ్రిడ్జి వరకూ నిర్మించే నాలుగులైన్ల ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్ర రోడ్డు, రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి గురువారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ వినతిపత్రం సమర్పించారు. పార్లమెంట్లోని నితిన్ గడ్కరీ ఛాంబర్లో ఆయనను ఎంపి శివనాథ్ కలిశారు. కేంద్ర మంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు, విజయవాడ తూర్పు బైపాస్ నిర్మాణాలకు అనుమతులిచ్చినందుకు కతజ్ఞతలు తెలిపారు. అలాగే మహానాడు జంక్షన్ నుంచి నిడమానూరు రైల్వే బ్రిడ్జ్ వరకూ నిర్మించే ఫ్లైఓవర్ ప్రాజెక్ట్‌పై ఈ నెలాఖరులోగా డిపిఆర్ సమర్పించేలా ఎన్‌హెచ్ఎఐను ఆదేశించాలని ఎంపి కేశినేని అభ్యర్థించారు. అలాగే 2024-2025లో ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి త్వరగా ఫ్లైఓవర్ పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఈ ఫ్లైఓవర్ పూర్తయితే విజయవాడలో ట్రాఫిక్ సమస్య చాలా తగ్గుముఖం పడుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయానికి తక్కువ సమయంలో చేరుకోవచ్చని వివరించారు. దీనిపై కేంద్ర మంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు. ఎన్‌హెచ్ఎఐ అధికారులకు డిపిఆర్‌పై ఆదేశాలు జారీచేశారు.



గడ్కరీకి వినతిపత్రం అందిస్తున్న శివనాథ్



విమానాశ్రయం విస్తరణ సమస్యలపై సమీక్షిస్తున్న కలెక్టర్ డికె.బాలాజీ

విమానాశ్రయం విస్తరణ సమస్యలపై చర్యలు

అధికారులకు కలెక్టర్ బాలాజీ ఆదేశం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గన్నవరంలో విమానాశ్రయ విస్తరణలో భూ సమస్యల పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆయన... రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణలో సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపు పెండింగ్, సిఆర్‌డిఏ ప్లాట్ల కేటాయింపులో సమస్యలు సమీక్షించారు. విమానాశ్రయ విస్తరణ లేఔట్ మ్యాప్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. విమానాశ్రయ విస్తరణకు సేకరించిన భూములకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై గత సమావేశంలో చర్చించిన అంశాలపై, తీసుకున్న నిర్ణయాలపై అధికారులు తీసుకున్న చర్యలు సమగ్రంగా సమీక్షించారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఉన్నతాధికారులకు అవసరమైన లేఖలు పంపాలన్నారు. భూసేకరణ చెల్లింపుల తాజా స్థితిపై నివేదిక సమర్పించాలని (మిగతా 2లో)

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.2.63 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. 15 రోజులకు నగదు రూ.2 కోట్లా 63 లక్షల 18 వేల 540 హుండీల్లో జమయ్యాయి. రోజుకు సగటున రూ.17 లక్షల 54 వేల 569 ఆదాయం వచ్చింది. కానుకల రూపంలో బంగారం 380 గ్రాములు, వెండి 5 కిలోల 540 గ్రాములు హుండీ ద్వారా సందర్శకులు సమర్పిం చారు. అలాగే విదేశీ కరెన్సీ యుఎస్ఎ 281 డాలర్లు, ఆస్ట్రేలియా 70 డాలర్లు, ఇంగ్లాండ్ 20 పౌండ్లు, ఒమన్ 401 రియాల్స్, కెనడా 5 డాలర్లు, యుఎఇ 10 దిర్హామ్స్, సింగపూర్ 10 డాలర్లు, యూరప్ 110 యూరోలు, ఇజ్రాయెల్ 20 షేకల్స్, మలేషియా - 1 రింగ్గిట్స్, సౌదీ - 10 రియాల్స్ హుండీలో వేశారు. ఆన్‌లైన్ ద్వారా రూ.54,228 వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కెఎస్ రామరావు, డిప్యూటీ ఈవో లీలా కుమార్ పాల్గొన్నారు.



కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

చేనేత ఎగ్జిబిషన్‌కు ఏర్పాట్లు

- రాష్ట్ర మంత్రి సవిత ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వచ్చే నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసే చేనేత ఎగ్జిబిషన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు సందర్భంగా... నగరంలోని మేరీస్ స్టెలా కాలేజీ, ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను గురువారం ఆమె పరిశీలించారు. ముందుగా మేరీస్ స్టెల్లా కాలేజీనిపరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను దష్టిలో పెట్టుకుని ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసే ప్రాంతంలో వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలించారు. సీఎం చంద్రబాబు ఈ ఎగ్జిబిషన్లను ప్రారంభించే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు పాల్గొనే అవకాశముందన్నారు. అతిథుల కార్ల పార్కింగ్, చేనేత కార్మికులు, సందర్శకులకు సౌకర్యాల కల్పనపై ప్రధాన దష్టి సారించాలని స్పష్టం చేశారు. చేనేత కార్మికులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించే అవకాశముందని, ఇందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. పది రోజుల పాటు జరిగే చేనేత ఎగ్జిబిషన్లను ప్రజలు సందర్శించేలా విస్తతమైన ప్రచారం కల్పించాలన్నారు. చేనేత కార్మికుల్లో అవగాహన కల్పించి, ఈ చేనేత ఎగ్జిబిషన్‌లో అత్యధిక స్టాళ్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి (మిగతా 2లో)



ఎ ప్లస్ వన్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర శాఖ మంత్రి ఎస్.సవిత

రేపు మైలవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అయాన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యాన ఈనెల 27వ తేదీ ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు మైలవరంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం (ఎంపిపి ఆఫీసు) వద్ద ఉచిత అధునాతన మెగా నేత్ర వైద్య సేవా శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి గౌరవాధ్యక్షులు వావిలాల రజనీకాంత్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయం నేతృత్వంలో స్థానిక గ్రామ పంచాయతీ సహకారంతో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో విజయవాడ బిఆర్‌పి రోడ్ ఇస్లాంపేటలోని అయాన్ కంటి ఆస్పత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ బషీర్ అహ్మద్ మయూఖ్, పలువురు వైద్య నిపుణులు పాల్గొంటారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి



నూతన కమిషనర్ ధ్యానచంద్రకు స్వాగతం పలుకుతున్న ఇన్చార్జి కమిషనర్, ఎసిజి డాక్టర్ ఎ.మహేష్

ప్రజల సంతృప్తే ప్రధానం

కలిశారు. మేయర్ ఆయనకు పూల మొక్కను అందజేసి స్వాగతించారు.

నూతన కమిషనర్‌కు పలువురు శుభాకాక్షలు

నూతన కమిషనర్ ధ్యానచంద్రకు ఇన్చార్జి కమిషనర్, ఎసిజి డాక్టర్ ఎ.మహేష్, అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) పి.సత్యవతి పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, సిటీ ప్లానర్ శ్రీనివాసరావు, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిఎంఒహెచ్ డాక్టర్ పి.రత్నావళి, సెక్రటరీ వసంతలక్ష్మీ, డిసిఆర్ ఏ.ఒ సత్యనారాయణమూర్తి, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్, తదితర ఉన్నతాధికారులు, విఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు రాయన ఆదిబాబు తదితరులు నూతన కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వచ్చే జూన్‌కు విమానాశ్రయం టెర్మినల్ పూర్తి

మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా సర్వీసుల పెంపు ఉంటుందని స్పష్టం చేశారు. సర్వీసుల పెంపుపై విమానయాన సంస్థలు నిర్ణయం తీసుకుంటాయని, మంత్రిత్వ శాఖ కేవలం మౌలిక సదుపాయాలను మాత్రమే కల్పిస్తుందని వెల్లడించారు.

విమానాశ్రయ విస్తరణ సమస్యలపై చర్యలు

అన్నారు. విమానాశ్రయం ప్రహరీలోపల విద్యుత్ స్తంభాలు తొలగింపు పూర్తయిందన్నారు. విమానాశ్రయ సరిహద్దు గోడ వెంబడి నిర్మాణాల వల్ల భద్రతా సమస్యలు రాకుండా చూడాలన్నారు. విమానాశ్రయ సరిహద్దు వెంబడి కొందరు రైతులు పొలాలు సాగు చేస్తున్నారని, తద్వారా పక్షులు రన్ వే పైకి రావడం వల్ల విమాన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని విమానాశ్రయ అధికారులు గత సమావేశంలో తెలిపారని, వీటిపై తగిన పరిశీలన నిర్వహించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో డిఆర్‌ఓ కె.చంద్రశేఖర రావు, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, గన్నవరం తహశీల్దారు పవన్, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపర్డెంట్ తేజశ్వరరావు, విద్యుత్ శాఖ ఈఈ భాస్కరరావు, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేనేత ఎగ్జిబిషన్‌కు ఏర్పాట్లు

దిశా నిర్దేశం చేశారు. ఈ స్టాళ్లలో చీరలు, ఇతర చేనేత వస్త్రాల విక్రయాల ద్వారా చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలిగే అవకాశముందన్నారు. ప్రస్తుతం ఎంతమంది స్టాళ్ల ఏర్పాటుకు ముందుకొచ్చారని మంత్రి ఆరా తీశారు. 80 స్టాళ్ల ఏర్పాటు చేసే అవకాశముందని, ఇందుకోసం 300 మంది చేనేత కార్మికులు రానున్నారని మంత్రికి అధికారులు వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, స్టాళ్ల ఏర్పాటుకు వచ్చే చేనేత కార్మికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్జిబిషన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లో అన్ని వసతులు కల్పించండి

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం



అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం సర్కిల్ 2 పరిధిలోని ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్‌ని పరిశీలించారు. అన్న క్యాంటీన్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ జోనల్ కమిషనర్-2 ప్రభుదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2 శ్రీనివాసరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ 2 రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

విఎంసి భవనం నిర్మాణంలో అవినీతికి బాధ్యత వహించాలి

టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ నూతన బిల్డింగ్ పనులలో చోటు చేసుకున్న కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలపై నైతిక బాద్యత వహించి తక్షణం రాజీనామా చేయాలని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి డిమాండ్ చేశారు. బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్ స్లాబ్ పనులతో పాటు ఇంటీరియర్ డిజైన్ పనుల తీరును టిడిపి సీనియర్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఇటీవల వైసిపి నుంచి బిజెపిలోకి వెళ్లిన కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్‌తో కలిసి బాలస్వామి గురువారం పరిశీలించారు. జరిగిన బిల్డింగ్ పనుల తీరు, అయిన ఖర్చు, పనుల నాణ్యతపై ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె వెంకటేశ్వరరెడ్డి నుంచి కార్పొరేటర్లు అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ ఇన్నర్, వెలుపల పనులను పరిశీలించిన అనంతరం బాలస్వామి మీడియాతో మాట్లాడారు. నూతన బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్‌కు జరిగిన పనులలో చోటు చేసుకున్న కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలు, ముడుపులు చేతులు మారడం వంటి వాటిపై నగర మేయర్ నైతిక బాద్యత వహించాలని డిమాండ్ చేశారు. గత మూడున్నర సంవత్సరాల కాలంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలపై కూడా విచారణ జరపడం జరుగుతుందని తెలిపారు. బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్ పనులు కేవలం కోటి రూపాయలతో జరిగే పనులకు ఏకంగా నాలున్నర కోట్లకు పైగా వెచ్చించడం దారుణమన్నారు. ఈ పనుల్లో మూడున్నర కోట్లకు పైగా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, సదరు ఇద్దరు కాంట్రాక్టర్లు ఏకమై ఈ దోపిడీకి, అక్రమాలకు పాల్పడటం జరిగిందన్నారు. బిల్డింగ్‌లో చోటు చేసుకున్న అక్రమాలు, నాసిరకం పనుల తీరును తమ ఎమ్మెల్యేలు, ఎంపి దృష్టికి తీసుకెళ్లడమే గాక, నూతన కమిషనర్ ధ్యానచంద్రకు పిటీషన్ రూపంలో వివరించడం జరుగుతుందన్నారు. జరిగిన భారీ కుంభకోణంపై నిజనిర్ధారణ కమిటీ ద్వారా సమగ్ర విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. సెకెండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రెండు కోట్లు, అలాగే ఇంటీరియర్ డిజైన్ పనులకు మరో రెండున్నర కోట్లకు పైగా ఖర్చు చేశారని, కేవలం ఇద్దరు కాంట్రాక్టర్లకే కేటాయించి చేయించారని అన్నారు. ఈ ఇద్దరు కాంట్రాక్టర్లు కూడా వెల్లంపల్లి, మేయర్ అనుయాయులేనని అన్నారు. కోటి రూపాయలు మేర ఖర్చు అయ్యేపనులకు నాలుగున్నర కోట్లకు పైగా ఖర్చు చేయడం అంటే ప్రజల ధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారని, అయిన కాడికి దోచుకున్నారని అన్నారు. టైల్స్ కానీ, ఇతర పనులు చాలా నాశిరకంగా ఉన్నాయన్నారు. వాటాలు వేసుకొని పంచుకున్నారని అన్నారు. బిల్డింగ్ సెకండ్ ఫ్లోర్ పూర్తి అయిన వెంటనే విపక్ష కార్పొరేటర్లకు కనీసంగా కూడా తెలపకుండా మాజీ మంత్రి వెల్లంపల్లి, మేయర్ వారి పేర్లతో శిలాఫలకాలు తయారు చేయించి, ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. విఎంసి నూతన బిల్డింగ్ పూర్తి స్థాయిలో నిర్మాణం కావడానికి కావాల్సిన నిధుల విషయాన్ని తమ ప్రజాప్రతినిధుల సాయంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించడంతో పాటు బిల్డింగ్ నిర్మాణాన్ని పూర్తి చేయించడం జరుగుతుందన్నారు.



ఇఇ వెంకటేశ్వరరెడ్డితో కలిసి బిల్డింగ్ పనులను పరిశీలిస్తున్న టిడిపి ఫ్లోర్‌లీడర్ బాలస్వామి, ఆ పార్టీ కార్పొరేటర్లు

శరవేగంగా నూతన పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణం

అధికారులకు ఎస్‌పి గంగాధరరావు ఆదేశం



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పోలీస్ శిక్షణార్థం రాబోవు బ్యాచులకు ఉత్తమ శిక్షణ అందించడానికి త్వరగతిన నూతన పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణం జరగాలని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశించారు. దానికి కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలన్నారు. పోలీస్ హౌసింగ్ ఇంజనీర్లతో చినకరగ్రహారంలో గల నూతన పోలీస్ సైట్‌ను సందర్శించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నూతనంగా పోలీస్ శిక్షణ కేంద్రానికి అనుమతులు, భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. పోలీస్ శాఖలోకి నూతనంగా ప్రవేశించే పోలీస్ సిబ్బందికి శిక్షణ అందించడానికి అన్ని వసతులతో కూడిన శిక్షణ కేంద్రాన్ని సకాలంలో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) జి వెంకటేశ్వరరావు, డిటిసి డిఎస్పి రమేష్, పోలీస్ హౌసింగ్ బోర్డ్ డిఇఇ శ్రీనివాస్, సిఐ సోమేశ్వరావు పాల్గొన్నారు.

మోటారు వాహనాల సైలెన్సర్లు ధ్వంసం

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు ధ్వని కాలుష్యం చేసే వాహన దారులను కట్టడి చేయడానికి నిర్వహిచిన ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దీనిలో భాగంగా మోటార్ వాహన చట్టాలకు విరుద్ధంగా ధ్వని కాలుష్యం చేసే వాహనదారుల సైలన్సర్‌లను తొలగించారు. 297 సైలన్సర్‌లను గురువారం నున్న మ్యాంగో మార్కెట్ వద్ద పోలీసులు ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కె.చక్రవర్తి ట్రాఫిక్ అడిషనల్ డిసిపి డి.ప్రసాద్, ట్రాఫిక్ ఎసిపిలు, సిఐలు పాల్గొన్నారు.





కార్గిల్ స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి - వన్ టౌన్ : కార్గిల్ విజయ దివాస్ స్ఫూర్తిని నేటి యువత అందిపుచ్చుకొని దేశభక్తిని మరింతగా పెంపొందించు కోవాలని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దివాస్, ఒలంపిక్‌లో భారత క్రీడాకారులు పతకాలను సాధించాలని కోరుతూ ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ ర్యాలీని అడ్డూరి శ్రీరామ్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కిటప్పవైద్యనాథన్‌లు ప్రారంభించారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువమోర్చ అధ్యక్షులు మిట్టా వంశీతదితరులు పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, Sesha Bhavani Parvathaneni, W/o Balaji, R/o116 KULMBACHER DR, Austin, Texas, U.S.A, Presently residing at flat No: 401,Rekha Towes,100 feet Road, Penamaluru Village & Mandal, Krishna dt, A.P, India. lost my minor son Jairam Chowdary Pravathaneni original Passport No:A22546695 (Current) & expirred Passport No: 592361415 on 24-07-2024, while going make xerox at Penamaluru Centre. If any body found it, Please inform me on above address (or) Ph: 94407 72767

ఒరిజినల్ దస్తావేజు పోయినది

హైదరాబాదు వాస్తవ్యులు గుళ్ళపల్లి సరిత భర్త ఉమామహేశ్వరరావు చెందిన ఒరిజినల్ దస్తావేజు డాక్యుమెంట్ పోయినది. డాక్యుమెంట్ నెం. 3253/2008. వీరులపాడు మండలం చెన్నరావుపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో పట్టా నెం. 584. సర్వే నెం. 103/3 లో య. 1.37 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. జూలై 20వ తేదీన నందిగామ వచ్చినప్పుడు, బందువుల ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తము నందిగామ గాంధీ సెంటర్‌కు బైక్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యలో దస్తావేజు డాక్యుమెంట్ పోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు డాక్యుమెంట్ దొరికిన వారు సెల్ నెం. **95508 80226** కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో

ఓ.యస్. నెం. 15/2024

బిట్వీన్ :
వెలగా పవంత్‌కుమార్ .... వాది
అండ్
కొనగాల నాంచారయ్య, తండ్రి : బుచ్చెంద్రరావు, ఆర్/ఓ, డోర్ నెం.19/557, చెంచుపేట, గుడివాడ.
..... ప్రతివాది

పై నెంబరు దావాలో పై కోర్టువారి యెదుట ప్రతివాది హాజరు అగుటకు గాను ది. 6-8-2024న ఉదయం 10-30 గం.లకు వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, లేదా అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరయి ఆక్షేపణలు వున్న యెడల తెలియజేసుకొన వలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)

గుడివాడ.
ది.25-7-2024

ఇట్లు
వై.అంకినీడు ప్రసాద్,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : **9963103456**

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శుక్రవారం 26 జూలై 2024

పోలీసు కార్యాలయంలో ఎస్‌పి పరిశీలన



కార్యాలయంలో విభాగాలు పరిశీలిస్తున్న ఎస్‌పి గంగాధర్‌రావు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా పోలీసు కార్యాలయంలోని వివిధ విభాగాలను గురువారం స్వయంగా తనిఖీ చేసి రికార్డులు గుర్చి సెక్షన్ సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లలో ఉండే పోలీసు సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా పోలీసు కార్యాలయంలోని, ఐటీ కోర్ విభాగం, తపాలా విభాగం, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ,పోలీస్ కన్స్యూమర్ స్టోర్స్, పోలీస్ కోపరేటివ్ సొసైటీ విభాగం, స్పెషల్ బ్రాంచ్ విభాగం, డిపిఒ స్టోర్స్ విభాగాలను పరిశీలించి అక్కడ నిర్వహణ గుర్చి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్వర్తించాల్సిన విధివిధానాలు గుర్చి, పలు కీలక సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. విధులు, విధి నిర్వహణలో ఏదైనా సమస్య ఉన్నది, ఇతర అంశాల గుర్చి అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి తెలియజేయవచ్చని తెలిపారు.

శరవేగంగా నూతన పోలీస్ శిక్షణ కేంద్ర నిర్మాణం జరగాలి

పోలీస్ శిక్షణార్థం రాబోవు బ్యాచులకు ఉత్తమ శిక్షణ అందించడానికి త్వరగతిన నూతన పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణం జరగాలని దానికి కావలసిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు పోలీస్ హౌసింగ్ ఇంజనీర్లతో చినకరగ్రహారం నందు గల నూతన పోలీస్ సైట్ ను సందర్శించి పోలీస్ అధికారులకు పలు సుచనలు చేశారు. నూతనంగా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని నిర్మించడానికి కావలసిన అనుమతులు, భవన నిర్మాణానికి కావలసిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయడానికి సహకరించాలన్నారు. అలాగే పోలీస్ శాఖలోకి నూతనంగా ప్రవేశించబోయే పోలీస్ సిబ్బందికి శిక్షణ అందించడానికి అన్ని వసతులతో కూడిన శిక్షణ కేంద్రాన్ని సకాలంలో నిర్మించాలని, దాని కొరకు అందరం సమిష్టిగా కృషి చేయాలనిన్నారు. అందరి సహకారంతోనే సాధ్యమని అన్నారు.ఎస్పీ వెంట అడిషనల్ (అడ్మిన్) జి వెంకటేశ్వరరావు డిటిసి డిఎస్పి రమేష్ , పోలీస్ హౌసింగ్ బోర్డ్ డిఈఈ శ్రీనివాస్, సిఐ సోమేశ్వరరావు, హౌసింగ్ బోర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్స్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోటు ప్రమాదంలో యువకుడు మృతి



మృతుడు నాగు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మండలం పోలాటితిప్ప గ్రామానికి చెందిన మోకా నాగు (45) బుధవారం అర్ధరాత్రి వేటకు వెళ్లి బోటు ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. నాగుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మచిలీ పట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన నాగు జనసేన పార్టీ రాష్ట్రమత్స్యకార వికాస విభాగ కార్యదర్శి మోకా రవి సోదరుడు. మచిలీపట్నం జనసేన పార్టి ఇంచార్జి బండి రామకృష్ణ... నాగు మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఆసుపత్రిలో పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, పోలాటితిప్ప సర్పంచ్ మోకారాజు, పద్మ,సాయి, జనసేన,టిడిపి నాయకులు పొలాటితిప్ప గ్రామస్తులు, మత్స్యకార నాయకులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. మచిలీపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేసులు ఎత్తివేతపట్ల హర్షం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : గత ప్రభుత్వ హాయంలో సిపిఎస్ ఉద్యోగులు 4వేల మందిపై పెట్టిన కేసులను ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రకటించడం పట్ల సిపిఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు పేపేటి సత్య హర్షం ప్రకటించారు. గత ప్రభుత్వంలో సిపిఎస్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన సి పి ఎస్ ఉద్యోగులు, సి పి ఎస్ ఉద్యోగ సంఘ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర లకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. కతజ్ఞతలు తెలియజేసిన వారిలో సి పి ఎస్,ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాజిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు పేపేటి. సత్య, ట్రెజరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు శోభన్ బాబు, సిపిఎస్ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కిలిగడ్డ నాంచారయ్య, ఉల్లి దీపక్, ఉపాధ్యక్షులు తుమ్మూరు శేఖర్,జి. శ్యామ్, తమ్ము నాగరాజు, అక్బర్ ఖాన్, లంకేష్, శివ, శ్రీను, తదితరులు ఉన్నారు.

ఎంపిడిఒ కుటుంబసభ్యులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నర్సాపురం ఎంపీడీవో ఎంపీడీవో వెంకటరమణ ఆత్మహత్యకు బాధ్యులైన వారందరినీ శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్, కృష్ణాజిల్లా పరిషత్ యూనిట్, మచిలీపట్నం అధ్యకులు ఆర్. హేమ ప్రకాష్ డిమాండ్ చేశారు. ఆయన ఆత్మహత్యకు బాధ్యులైన వారందరినీ శిక్షించాలని, మరే ఇతర ఉద్యోగస్తులకు ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భంగా ఎంపిడిఒ కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నామన్నారు. సంతాపం తెలిపిన వారిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా పరిషత్ యూనిట్ సభ్యులు పడమట భాస్కర్, బి. శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా పరిషత్ ఉద్యోగులు ఉన్నారు.

ఏఐటియుసి జిల్లా మహాసభ వాయిదా

ప్రజాశక్తి - గుడివాడ : ఈనెల 27,28 తేదీలలో జరగనున్న కృష్ణాజిల్లా ఏఐటియుసి మహాసభలు వాయిదా పడినట్లు జిల్లా కన్వీనర్, సిపిఐ జిల్లా అధ్యక్షుడు టి.తాతయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27,28 తేదీలలో గుడివాడలో నిర్వహించే ఏఐటియుసి జిల్లా మహాసభలు వాయిదా పడ్డాయని, ఈ సభలను అక్టోబర్ 27, 28 తేదీలలో గుడివాడలో నిర్వహించనున్నట్లు తాతయ్య తెలిపారు. ఈ ప్రకటన గుడివాడ నియోజకవర్గ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి చింతలూరి సత్యనారాయణలు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భారత క్రీడాకారులకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఒలింపిక్ క్రీడలలో పాల్గొనే భారతీయ క్రీడాకారులకు ఏ ఏ ఎన్ ఎం అండ్ వి విఆర్ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ ద్వారా క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ నుండి టార్చి ర్యాలీని ప్రధాన రహదారులు నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి భారత క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కరుణ కుమార్ మాట్లాడుతూ భారతీయ క్రీడాకారులు అత్యున్నత క్రీడా నైపుణ్యమును ప్రదర్శించి విజయం సాధించాలని, వారు మన దేశానికి మంచి పథకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ ర్యాలీలో ఎమ్మార్వో ఎం.సునీల్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఎస్సై జి సత్యనారాయణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, పంచాయతీ, వైద్య సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-కోడూరు : వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రూల్స్ పాటించాలని, లేనియెడల జరిమానాలను విధిస్తామని కోడూరు ఎస్సై పి శిరీష తెలిపారు. గురువారం సాయంత్రం కోడూరులోని గంగానమ్మ తల్లి గుడి సెంటర్ వద్ద వాహనాలు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శిరీష మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగంగా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు కూడా పరిమితంగా ప్రయాణికులను ఎక్కించుకోవాలని, ఆటోలు నడిపేటప్పుడు లౌడ్ స్పీకర్లు పెట్టవద్దని సూచించారు. ఏఎస్ఐ ఆంజనేయులుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

ఊడిన ఆర్‌టిసి బస్సు టైర్లు

- తప్పిన పెనుప్రమాదం



ఊడిన బస్సు చక్రం

ప్రజాశక్తి-ఘంటసాల : ప్రజా రవాణా వ్యవస్థలో అత్యంత కీలకమైన ఆర్టీసీ బస్సులో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. అవనిగడ్డ ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల నిర్వహణ లోపాల కారణంగా బస్సులు ప్రమాదాలకు లోనవ్వడం రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆగిపోవడం నిత్యం జరుగుతుంది. దీనిలో భాగంగా గురువారం అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుంచి గుడివాడ వెళ్ళన్న బస్సు ఘంటసాల మండలం కొడాలి గ్రామం దాటుతున్న క్రమంలో షాక్ అప్జర్స్ బయటికి రావడంతో చక్రాలు ఊడిపోయాయి. ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ప్రయాణికులను వేరే బస్సులో ఎక్కించి గమ్యస్థానాలకు పంపించారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం కలగలేదు. ప్రమాదాలు జరుగుతున్న బస్సులు తరచూ ఆగిపోతున్న అధికారులు సర్వీసులు తగ్గించి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారే తప్ప సమస్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావిడి చేసే అధికారులు బస్సుల నిర్వహణలో వచ్చే లోపాలను పరిష్కరించడం మాత్రం చేయడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పెడన : విద్యను అభ్యసించిన యువతకు ఉపాధి చూపించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని విజయనంద విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపాల్ ఏ నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. పట్నంలోని బ్రహ్మపురంలోని శ్రీ విజయనంద డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ నిర్వహణలో 229 తమ హాజరుకాగా 111మందికి 9 వివిధ కంపెనీలలో ఎంపికైనట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ బిటెక, డిప్లమో, ఇంటర్, డిగ్రీ, పిజి చదివిన విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఇండిగో, ఎయిర్లైన్స్, ఐసిఐసిఐ, అరబిందో ఫార్మా, రాక్ మెన్, ఇసుజి మోటార్స్, హుండాయ్, మొబైల్స్, అపోలో ఫార్మసీ, స్పందన, రెడ్ శాండిల్, ఫార్మింగ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాలో డెకన్స్ కంపెనీకి 51 మందికి అభ్యర్థులు అత్యధికంగానూ, అరబిందో ఫార్మా కంపెనీకి అత్యల్పంగా ముగ్గురు అభ్యర్థులు ఎంపికైనట్లు నాగేశ్వరరావు వివరించారు. ఈ జాబ్ మేళాలో కళాశాల కార్యదర్శి కే జ్యోతి రాజు, డైరెక్టర్లు ఎం శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఉమ్మిటి విద్యాధరరావు, కే సొల్యూషన్ అధినేత కె అరవింద కృష్ణ పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డ వద్ద చిల్లలవాగులో గుర్రపుడెక్క గురువారం తొలగించారు. డ్రైనేజీ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది పనులు చేపట్టారు. చిల్లలవాగులో తూటికాడ, గుర్రపుడెక్క తొలగించేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో నిధులు విడుదల కాగా జిల్లా కలెక్టర్ డీ.కే.బాలాజీ కృషితో షార్ట్ టెండర్ పద్ధతిలో పనులు చేపట్టారు. తద్వారా చిల్లలవాగు పనులు ప్రారంభించారు.



అధ్వానంగా బంగ్లా రోడ్డు



నందిగామలో అధ్వానంగా ఉన్న బంగ్లా రోడ్డు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో వాటర్ ట్యాంకు రహదారి బంగ్లా వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. నిత్యం రహదారి బంగ్లాకు వచ్చే వివిఐపీలు మరియు వాటర్ ట్యాంకు వద్దకు వచ్చే వాహనదారులు అక్కడి ప్రజలు, పెద్దవాళ్లు పిల్లలు నడిచే పరిస్థితి లేకుండా గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండడం వలన అంతా బురదమై ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా వాటర్ ట్యాంక్ వద్ద నుంచి ఆటో స్టాండ్ వరకు కాలువలు పూడిక తీయక దాదాపు 5 సంవత్సరాలు అయినది. ఎన్నిసార్లు చెప్పినా పైపైన మాత్రమే ఈ కాలువ పూడికలు తీయడం జరుగుచున్నది. అలా తీయడం వల్ల రోడ్లమీదకి మురికి నీరు వచ్చి దోమలు తయారయ్యి జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిత్యం రాకపోకలతో ఉండే ఈ రోడ్డు దుస్థితి దారుణంగా తయారయింది. రోజుకి ఒక్కళ్ళయినా సరే ఈ బురదలో పడాల్సిందే స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, ఆటోలు, కార్లు, వాటర్ ట్యాంకులు నిత్యం ఉదయం లేచిన దగ్గర్నుంచి పండుకునే వరకు ఈ రోడ్డు లో ఏదో ఒక బండి తిరుగుతూనే ఉంటుంది. గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వానకు గుంత ఎక్కువ అవ్వడం వల్ల స్కూల్ వెళ్లే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పెద్ద గుంతలు ఏర్పడి బురదమయం అయ్యి పిల్లలు జారి పడుతున్నారు. ఈ కాలువలో పూడిక తీయక దోమలతో ఇక్కడ నివసిస్తున్న ప్రాంత ప్రజలు జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దయచేసి దీన్ని సంబంధిత అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు కాల్వపుడికలను పట్టించుకోవలసినదిగా వాహనదారులు, ప్రాంత ప్రజలు, విద్యార్థులు, తదితరులు కోరుతున్నారు.



ఉత్సాహంగా చెస్ పోటీలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కానూరులోని ది ఐ ప్లే స్కూల్లో కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ , ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అండర్- 7 బాలబాలికల చెస్ సెలక్షన్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ టోర్నమెంట్‌నకు బాలుర నుంచి 18 మంది ,పాల్గొనగా మొత్తం 4 రౌండ్లు జరిగాయని కృష్ణాజిల్లా సెక్రటరీ ఫణి కుమార్ తెలిపారు. బాలుర విభాగంలో విజేతలుగా కె.వేదాంత మౌర్య, సిహెచ్. లోహితేశ్ మొదటి రెండు స్థానాలు సాదించాగా, బాలికల విభాగంలో కె.ఆరుషి, పి. జోనిక మొదటి రెండు స్థానాలు సాధించారు.అని తెలిపారు.వీరు ఆగస్ట్ 3,4 తేదీలలో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో కష్ణా జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ది ఐ ప్లే స్కూల్ డైరెక్టర్ కే సంధ్య, ప్రముఖ వ్యాపారవేత్త కె.భాగ్యరేఖ , టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ రేణుక, ప్రముఖ చెస్ కోచ్ సతీష్, కృష్ణ జిల్లా సెక్రెటరీ ఎన్ఎం ఫణి కుమార్ పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ పరిదిలో గల నూతన రైతు బజారు చుట్టుపక్కల గల ఆక్రమణలను గురువారం మునిసిపల్ టౌన్



ప్లానింగ్ సిబ్బంది తొలిగించారు. నూతన రైతు బజారు ఏర్పాటుకు చర్యలు జరుగుచున్నందున రైతు బజారు చుట్టుపక్కల ఏ విధమైన ఆక్రమణలు చేయరాదని హెచ్చరించారు. అట్లు ఆక్రమణలు చేసిన యెడల ఆక్రమణదారులపై తదుపరి చట్ట పరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని కమిషనర్ నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరువూరు: ఈ నెల 27, 28 తేదీల్లో తిరువూరులో జరగనున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా క్లాసులు జయప్రదం



చేయాలని సిఐ టియు మండల కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. తిరువూరు రాజుపేటలో ముఠా కార్మికులతో కలిసి క్లాసులకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్మిక వర్గ సమస్యలపై నిత్యం పోరాడుతున్న సిఐటియు క్లాసులు తిరువూరు లో జరుగుతుండటం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఆకుల రామారావు, మరకాల ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

అసోచామ్ ఎపి కో-చైర్‌పర్సన్‌గా బన్సీధర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 2024-25 సంవత్సరానికి గానూ అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో-ఛైర్‌పర్సన్‌గా బన్సీధర్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సంయుక్త సమావేశంలో ఈ నియామకం వెల్లడించారు. తన నియామకం గురించి ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌కు కో-ఛైర్‌పర్సన్‌గా నియమించబడడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. తన సహచర కౌన్సిల్ సభ్యులు, పరిశ్రమ సహచరులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు.

నిమ్రాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నాడు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు కోడింగ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. డేటా



వ్యాలీ సంస్థ ఆధ్వర్యంలో ఒక రోజు కెరియర్ కౌన్సిలింగ్ అవేర్నెస్ భాగంగా ఈ సెమినార్ నిర్వహించారు. ఈ సదస్సులో డేటా వ్యాత్ టెక్నికల్ హెడ్ టి సాంబశివరావు మరియు మార్కెటింగ్ మేనేజర్ కె. సరసింహ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్స్ మీదే ఆధారపడి ఉందని, అందులో ప్రావీణ్యం సంపాదిస్తే మంచి జీతంతో స్థిర పడవచ్చని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అక్బర్ ఖాన్, ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ అజయ్ పాల్గొన్నారు.



చిలుకూరు సమస్యలపై వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు గ్రామ ప్రధాన సామాజిక సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ సూచనలు మేరకు స్థానిక చిలుకూరు గ్రామ సర్పంచ్ కి మరియు గ్రామ పంచాయతీ అధికారులకుస్థానిక జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కువగా డ్రైనేజీలు లేకపోవడంతో రోడ్లపైకి నీరు చేరుతుందని, డ్రైన్లు మరియు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు అందించాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షులు దొంతమాల జగదీష్, ప్రధాన కార్యదర్శి పూర్ణచంద్రరావు మరియు గ్రామ జనసేన నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-కంచికచర్ల



డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కంచికచర్ల ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ సూచించారు. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని ఎం వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలలో ఎస్ ఈ బీ అడిషనల్ సూపరింటెండెంట్ కె.వి రామకష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నుండి యువతను, విద్యార్థులను చైతన్య పరిచేందుకు గురువారం మారకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు. రాష్ట్రం నుండి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. యువత డ్రగ్స్ మోజులో పడి తమ భవితను నాశనం చేసుకుంటున్నారని, అటువంటి వారిలో చైతన్యం నింపేందుకు తల్లిదండ్రులతోపాటు అధ్యాపకులు సమాజంలో ప్రతి ఒక్కరు కషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులు అధ్యాపకులతో యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో యాంటీ డ్రగ్స్ ను తెలియజేసే హోర్డింగ్స్ ను కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యు. ఏడుకొండలు, ఏవో ఎం. శివరామకష్ణ, వైస్ ప్రిన్సిపాల్ సురేష్ బాబు ఏస్ ఈ బి ఎస్ఐ ఎన్. కళ్యాణి, వై నాగేంద్రకష్ణ లు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-మైలవరం

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతిచెందిన సంఘటన గురువారం మైలవరంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరం చెందిన పరికల నాగేంద్ర కుమార్, ఏ కొండూరు మండలం చీమలపాడుకు చెందిన కనకదుర్గ(25) తో 2019లో వివాహమైంది. వీరు మైలవరంలోని శివాలయం వీధిలో అద్దెకు ఉంటున్నారు. వీరికి ఐదేళ్ల కుమార్తె, రెండేళ్ల కుమారుడు ఉన్నారు. భార్యాభర్తలు తరచూ గొడవలు పడుతుండేవారు. ఈ నేపథ్యంలో కుమార్తెను పాఠశాలకు పంపించే విషయంలో గురువారం ఉదయం భార్యాభర్తలు గొడవపడ్డారు. అనంతరం కనకదుర్గ బాత్రూంలోకి వెళ్లి ఎంతకీ బయటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెనుక నుండి కిరిటీ లోనుంచి చూడగా షవర్ బాత్‌కి ఉరివేసుకొని కనకదుర్గ కనిపించింది. సమాచారం అందుకున్న మైలవరం ఏసిపి మురళీమోహన్, సీఐ కిషోర్ బాబు, ఎస్సై హరిప్రసాద్ లు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కనకదుర్గ కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు. అనుమానాస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పంట ఉత్పత్తులపై మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పంటలో విలువ ఆధారిత ఉత్పత్తులపై ఆరు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రములో సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ కష్ణంరాజు పర్యవేక్షణలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ప్రభావతి ఆధ్వర్యంలో మొదటిరోజు గురువారం కార్యక్రమానికి దాదాపు 45 మంది గ్రామీణ మహిళలు, యువతులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ పండ్లతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేయడం వలన కొంత ఆదాయాన్ని అర్జించుకోవచ్చని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ కష్ణంరాజు మాట్లాడుతూ పండ్లతో అదనపు విలువలు కలిగిన ఉత్పత్తుల తయారీ అనేది చక్కటి సంపాదన



మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జస్వంత్ రెడ్డి, కె.వి.కె అదనపు సిబ్బంది, మహిళా రైతులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక ఫైత్ హెూం చర్చిలోని 30 మంది వద్ధులకు శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు తోట శ్యామ్ కిషోర్ నాయుడు దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం చర్చి వద్ద జరిగిన కార్యక్రమంలో పాస్టర్ విలియం కేరి, ఎబినేజర్ ఆదాం, బాబురావు, కొండలు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో శుక్రవారం డైల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించ నున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం పదిన్నర గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ప్రయాణికులు తమ ప్రయాణ అవసరాలపై సలహాలు సూచనలు ఫోన్ ద్వారా చెప్పాలన్నారు. ప్రయాణికులు 9959 225466 నెంబర్లకు ఫోన్ చేయాలని డిఎం కోరారు.

సుభాష్ చంద్రబోస్ పురస్కారానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విపత్తు నిర్వహణ రంగంలో వ్యక్తులు లేదా సంస్థలు చేసిన అద్భుతమైన పనిని గుర్తించేందుకు భారత ప్రభుత్వం "సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్" పేరుతో వార్షిక అవార్డును ఏర్పాటు చేసిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డులను ప్రతి సంవత్సరం జనవరి 23వ తేదీన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రకటించడం జరుగుతుందని, అవార్డులలో ఒక సంస్థ లేదా వ్యక్తికి వరుసగా రూ.51 లక్షలు, 5 లక్షల నగదు పురస్కారాలు అందిస్తారన్నారు. ఈ నేపథ్యంలో 2025 సంవత్సరానికి "సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కారం" కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఈ నెల ఒకటవ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను https://awards.gov.in వెబ్ సైట్ నందు పొందాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆంధ్ర రాష్ట్రానికి మాటలతో సరిపెట్టిన కేంద్ర బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక బస్టాండ్ ఎదురుగా గురువారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని అన్నారు. కోస్తా ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కోస్తా రైల్వే మార్గం ఊసే లేదన్నారు. పేద ప్రజలు బతకటానికి అవసరమైన నిత్యవసర సరుకుల ధరలు తగ్గింపు,వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు బళ్ళ వెంకటేశ్వరరావు, గోళ్ళ సాంబశివరావు, దేవ్ నాగేశ్వరరావు, ఎస్. బాలచంద్ర, ఆటో, రిక్షా కార్మికులు పాల్గొన్నారు .

కలవపాముల సర్పంచ్‌పై డిఎల్‌పిఓ విచారణ



విచారణ చేస్తున్న గుడివాడ డీఎల్పీవో సంపత్ కుమారి

ప్రజాశక్తి-ఉయ్యూరు : కలవపాముల సర్పంచ్‌పై వచ్చిన ఆరోపణలపై గుడివాడ డీఎల్పీవో సంపత్ కుమారి, ఉయ్యూరు ఈఓపీపీఆర్డీ కిరణ్మయి గురువారం విచారణ చేపట్టారు. గ్రామంలో రోడ్డు వేయకుండా బిల్ చేశారని, పాత గ్రామపంచాయతీ కార్యాలయం కూల్చివేసి రద్దు, ఇతర సామాగ్రి అమ్ముకున్నాడని వీటితో పాటు పలు అంశాలకు సంబందించి గ్రామానికి చెందిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నాయకుడు పోతురాజు రామా రావు మీకోసంలో జిల్లా అధికారులకు ఇటీవల పిర్యాదుచేశాడు. ఆమేర డీఎల్పీవో గ్రామంలో పర్యటించి రామారావుచేసిన ఆరోపణల కుంబంధించి పరిశీలించారు. అనంతరం సచివాలయ కార్యాలయంలో సర్పంచ్ పి. సుబ్రమణ్యేశ్వరరావు, కార్యదర్శి లక్ష్మణ రావు, వీఆర్వోను విచారించారు. సంబందిత అకారుల నుంచి రికార్డులు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా డీఎల్పీవో మాట్లాడుతూ విచారణ కొనసాగుతుందని రోడ్డుకు సంబంధించి ఎంబుక్, రికార్డులు ఏఈ పీఆర్ నుంచి సేకరించాల్సి ఉందన్నారు.

రోగులకు సిపిఎం బృందం పరామర్శ



రోగులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-చల్లపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు రోగులకు సూచించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న పలువురిని గురువారం సిపిఎం బృందం పరామర్శించింది. వైద్యశాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో మౌలిక సదుపాయాలను పరిశీలించారు. పరామర్శించిన బృందంలో సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, మండల కమిటీ సభ్యులు బళ్లా వెంకటేశ్వరరావు, దేవ్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు

గౌరవ వేతనాల కోసం ఎంపిటిసిలు ఎదురుచూపు

ప్రజాశక్తి-గన్నవరం : ఏడాదికాలంగా గౌరవ వేతనాల కోసం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడంతో వీరికి గౌరవ వేతనాలు రాని పరిస్థితి ఉంది. అధికారులకు నెలవారీగా వేతనాలు ఇస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుంది. మండలంలో 25 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వారిలో ఒక్కొక్కరికి నెలకు 3000 చొప్పున ఏడాదికి 36వేల రూపాయలు గౌరవ వేతనం రావాల్సి ఉంది. ప్రతి బోర్డు మీటింగ్లోనూ గౌరవ వేతనం ఇవ్వాలని అధికారులను అడిగినా బడ్జెట్ లేదనే సమాధానం వస్తుందని ఎంపీటీసీ సభ్యులు చెబుతున్నారు. గతంలో మండల పరిషత్ లోనే జనరల్ ఫండ్ నుంచి వారికి వేతనాలు ఇచ్చేవారు. తర్వాత జిల్లా పరిషత్ నుంచి వీరికి వేతనాలు బడ్జెట్ చెల్లించాలని గతంలో ప్రభుత్వం కొత్త ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఏడాదికాలంగా ఒక్క రూపాయి కూడా రాలేదు. ఎంపీటీసీ సభ్యుల్లో చాలామంది పేదవాళ్లు ఉన్నారు. వీరికి గౌరవ వేతనం ఎంతో కొంత ఉపయోగపడుతుంది. పెన్షన్ ఇచ్చినట్లుగా వీరికి కూడా గౌరవ వేతనం నెలవారీగా ఇస్తే ఉపయోగపడుతుందని ఆ సంఘం నాయకులు పడమట రంగారావు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై పరిశీలన చేసి ఎంపీటీసీ సభ్యులకు వేతనం బడ్జెట్ మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

పిహెచ్‌సిలో 24 గంటలూ వైద్య సేవలందించాలి

- కాటూరు పిహెచ్‌సి తనిఖీలో డిఎంహెచ్ఒ గీతాబాయి

ప్రజాశక్తి- ఉయ్యూరు : సీజనల్ వ్యాధులు ప్రభలే తరుణంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో 24 గంటలు వైద్యసేవలందించేందుకు వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని డీఎంహెచ్ఓ జి. గీతాబాయి ఆదేశించారు. కాటూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో గురువారం ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగా ఓపీ వివరాలు, ఇన్వేషెంట్లకు సరైన వైద్యం అందుతుందా అని ఆరాతీశారు. వైద్య సిబ్బంది టైమ్ ప్రకారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగాలని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. 60 సంవత్సరాలు పైబడిన వారికి బీసీజీ టీకాలు వేయడం వలన ముఖ్యంగా షుగర్, టీబీ వ్యాధిగ్రస్తులకు కలిగే మేలు తెలియజేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సిబ్బందికి సూ చించారు. పీహెచ్సీ డాక్టర్ అనూష, ఎంపీహెచ్ఓ పి. నాగార్జునబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకుంటున్న డిఎంహెచ్ఒ



కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని బాపట్ల వ్యవసాయ కళాశాలలో ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులు గురువారం సందర్శించారు. వారి విద్యా ప్రణాళికలో భాగంగా కెవికెలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.పి.శ్రీలత మాట్లాడుతూ కెవికె విధులు, కష్ణా జిల్లాలో వివిధ పంటల సాగు, చేపట్టిన శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర సందర్శనలు, అవగాహన కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, పోషకాహారం లో బాగంగా చిరు ధాన్యాల ప్రాముఖ్యత మొదలగు అంశాల గురించి క్లుప్తంగా వివరించారు. తదుపరి విద్యార్థులు కెవికెలో గల భూసార పరీక్ష కేంద్రాన్ని, జీవ నియంత్రణ ప్రయోగశాలని, షేడ్ నెట్ లో కూరగాయల మరియు నారు పెంపకం, వెర్మికంపోస్ట్ తయారీ, అజోల్ల పెంపకం, తేనె టీగల పెంపకం, అసిల్ కోళ్ళు పెంపకం, మేకల పెంపకం, సమీకత వ్యవసాయం, చేపల పెంపకం తదితర అంశాలపైన కెవికె శాస్త్రవేత్తలు విద్యార్థులకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా. మంజు వాణి, యశ్వంత్ కుమార్, డా. రేవతి, కష్ణవేణి, బాపట్ల కాళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

కొండాలమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ. రూ.27,19,931

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. యాత్రికులు సమర్పించిన కానుకల హుండీలను లెక్కించగా 60 రోజులకు గాను నోట్లు ద్వారా రూ.25,91,890, చిల్లర ద్వారా రూ.1,28,041 వెరసి మొత్తము రూ.27,19,931లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో మచిలీపట్నం తనిఖీ అధికారి కె. శ్రీనివాసరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ మన్నెం పద్మావతి, టిడిపి పార్టీ అధ్యక్షుడు బి. అం కాలరావు, ఎం నరసింహమూర్తి, గుడ్లవల్లేరు పోలీస్ సిబ్బంది, ఇండియన్ బ్యాంకు సిబ్బంది , సేవా సమితి వారు, దేవస్థాన సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్టీసీ డిపో ఎంప్లాయిూస్ యూనియన్ మహా సభ గురువారం సిపిఐ కార్యాలయంలో జరి గింది. ఈ మహాసభలో నూతన కమిటీ ఎన్నిక రాష్ట డిప్యూటీ జనరల్ సెక్రటరీ యండి ప్రసాద్, జోనల్ సెక్రటరీ వై యస్ రావు,రీజినల్ సెక్రటరీ వైవి రావు పర్యవేక్షణలో జరిగింది. గన్నవరం డిపో ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుగా బి. సంజీవరావు, కార్యదర్శిగా టివి కోటేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ యూనియన్ సభ్యులు ఎంప్లాయిస్ యూనియన్ చేరారని కోటేశ్వరరావు తెలిపారు. అలాగే గన్నవరం డిపో నుండి 15 మంది వైయస్ ఆర్ యూనియన్ నుండి ఎంప్లాయిూస్ యూనియన్‌లో చేరారన్నారు.

రోడ్లు గోతులమయం... వాహనదారులకు ఇబ్బందికరం

ప్రజాశక్తి-గన్నవరం: గత వారం కురిసిన వర్షాలకు గన్నవరం మండలంలో ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయి. తారు రోడ్లు ధ్వంసమై పెద్ద గోతులు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కేసరపల్లి కంకిపాడు రోడ్డులో వంతెన దగ్గర రోడ్డంతా పాడైపోయి పెద్ద గోతులు పడ్డాయి. వర్షం నీరు నిలిచి బురదమయంగా మారడంతో వాహన చోదకుల పరిస్థితి దారుణంగా తయారైంది. మనిషి నడవలేని పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. బాధ మరచి నడిస్తే బురదలో పడిపోవాల్సిందేనని మహిళలు వాపోతున్నారు. అదేవిధంగా వంతెనకు దిగువన పెద్ద గొయ్యిపడింది. రాత్రుళ్ళు ద్విచక్ర వాహన చోదకులు గోతిలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని చిక్కవరం రోడ్డు పూర్తిగా పాడైపోయింది. ద్విచక్ర వాహన చోదకులు పడరాని పాట్లు పడుతున్నారు. చిక్కవరం కొత్తగూడెం, బీబీ గూడెం గ్రామాలకు ఇది ప్రధాన రహదారిగా ఉంది. వానలకు తారు రోడ్డు లేచిపోయింది. గోతులు పూడ్చి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు విన్నవిస్తున్నారు. అదేవిధంగా పురుషోత్తపట్నం.. కొండపాలురు రోడ్డు, ముస్తాబాద్- పురుషోత్తపట్నం రోడ్డు, మర్లపాలెం- తెంపల్లి తారు రోడ్లు వర్షాలకు లేచిపోయి గోతులు పడ్డాయి. వీటికి మరమ్మతులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



పెద్ద గోతులు పడిన కేసరపల్లి రోడ్డు



షాపుల ఓనర్లతో మాట్లాడుతున్న ట్రాఫిక్ డిసిపి

ట్రాఫిక్ జామ్ కాకుండా చూడండి

ప్రజాశక్తి-విజయవాడ: సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో బందర్ రోడ్డు, బీసెంట్ రోడ్డు లలోని రోడ్లకు ఇరువైపులా ఉన్న షాపింగ్ మాల్స్ యజమానులతో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి.సి.పి. కె.చక్రవర్తి మాట్లాడుతూ....రహదారులపై ట్రాఫిక్ జామ్ కాకుండా షాపింగ్ ఓనర్లు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బందర్ రోడ్డుకి ఇరువైపులా, బీసెంట్ రోడ్డులో ఉన్న కొన్ని షాపింగ్ మాల్స్ కు పార్కింగ్ లేకపోవడం వల్ల బందరు రోడ్డు, బీసెంట్ రోడ్డులపై అడ్డదిడ్డంగా వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. రోడ్లపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడం వలన సదరు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలిగి రోడ్డు ప్రమాదాలు జరగడం, సదరు రోడ్డుపై వెళ్లే సామాన్యులు, అంబులెన్స్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విధంగా చేయడం వలన సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.వాటిని నివారించేందుకు సదరు షాపు యజమానులు ప్రైవేట్ సెక్యూరిటీని ఏర్పాటు చేసుకుని మీ షాప్ ఏరియాలోని వాహనాలు పార్కింగ్ లోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



పాఠశాలకు బీరువా బహూకరణ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి బసివిరెడ్డి జ్ఞాపకార్థం అయన కుటుంబ సభ్యు లు ఎనిమిది వేల రూపాయిల విలువచేసే బీరువాను అదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠ శాలకు గురువారం బహూకరించారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శిరీష, ఉపాధ్యాయ సిబ్బంది విజయ్ కుమార్, నాగమణి, విద్యాసాగర్, విద్యార్థులు దాత రాజశేఖర్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-నందిగామ: కొత్త క్రిమినల్ చట్టాలు ఉపసంహరించుకోవాలని,న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ 4 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపుదల చేయాలని, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన న్యాయవాదులు గురువారం నిరసన తెలిపారు. కోర్టు విధులను బహిష్కరించాలని బార్ అధ్యక్షులు న్యాయవాదులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గురువారం నాడు కోర్టు ఆవరణం నందు నిరసన తెలిపి, కోర్టు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్, జాయింట్ సెక్రెటరీ ఎక్కిరాల హనుమంతరావు, ట్రెజరర్ రవికుమార్ ,లైబ్రరీ ఆనందం విజయ్, స్పోర్ట్స్ పర్సన్ గుగులోత్ రామారావు, మన్నెం నారాయణరావు, పింగళి లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.



దళితవాడలో ఫీవర్ సర్వే

ప్రజాశక్తి-విసన్నపేట: విసన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం పేరాబత్తుల దళితవాడ నందు విస్సన్నపేట మండలం ఆరోగ్య అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు ఇంటింటికి తిరిగి ఇంటి పరిశుభ్రత తో పాటు ఇంటి ఆవరణ చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి మురుగునీటిని నిల్వ ఉంచరాదని ఎప్పటికప్పుడు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరికీ ఉందని అప్పుడే రోగాల నుండి దోమకటు నుండి మనం మనల్ని రక్షించుకోగలమని తెలియజేసి రోడ్ల కాలువలనందు బ్లీచింగ్ చల్లడం జరిగింది. తదనంతరం ఉచిత వైద్య శిబిరం దగ్గరకు వచ్చిన గ్రామ ప్రజలకు షుగరు బిపి మొదలగున పరీక్షలు నిర్వహించి



మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు పరస సతీష్ కుమార్, పేరాబత్తుల పున్నమయ్య, ప్రభాకర్‌రావు, ప్రొద్దుటూరు రమష్ తదితరులు వారికి సహకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిఐ అలేఖ్య, ఎఎన్‌ఎం ఫాతిమున్నీసా బేగం, ఆశ వర్కర్లు మనోహరి, సుహాసిని, రాణి, అలివేలు మంగ పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-విసన్నపేట: నూతన ఆధార్ కార్డుల జారీ కోసం,పాత కార్డుల్లో తప్పులు సవరణ నిమిత్తం, మొబైల్ నెంబర్ లింకింగ్, మెయిల్ ఐడి లింకు నిమిత్తం ప్రత్యేక ఆధార్ సెంటర్ లు స్థానిక పట్టణంలో నెలకొల్పాలని ప్రజలకు ఆధార్ సంబంధిత సవరణలకు ఎక్కడ కి వెళ్లి ఇబ్బందులు పడకుండా చూడాలని స్థానికంగానే వారికి అన్ని రకాల ఆధార సంబంధిత సవరణలు జరుపుకొనుటకు అవకాశం ఇవ్వాలని విస్సన్నపేట మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారిని విజయ కుమారికి విస్సన్నపేట మండల జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ యాసిన్, ఉపాధ్యక్షులు చింతల తేజ, మండల ప్రధాన కార్యదర్శులు తోట కృష్ణకిషోర్, నాని, కొత్త హరీష్ పాల్గొన్నారు.

శాంసంగ్ జెడ్ ఫోన్లకు స్పందన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, తమ ఆరవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 కోసం రికార్డ్ స్థాయిలో ముందస్తు బుకింగ్ లను అందుకున్నట్లు సంస్థ ఏరియా ప్రతినిధి కె రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు . మొదటి 24 గంటల్లో, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ప్రీ-ఆర్డర్‌లు మునుపటి తరం ఫోల్డబుల్‌లతో పోలిస్తే 40 శాతం అధికంగా జరిగాయి అన్నారు.. తద్వారా కొత్త జెడ్ సిరీస్ అత్యంత విజయవంతమైనదిగా నిలిచింది.అని తెలిపారు.దీనితో రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులు తీసుకురానున్నట్లు తెలిపారు.

ఆయిల్ పామ్‌పై అపోహలొద్దు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

దేశీయంగా ఆయిల్ పామ్ రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ మరింత కలిసికట్టుగా పని చేయాల్సిన సమయం వచ్చిందని. గోద్రెజ్ అగ్రో వెట్ బిజినెస్ సి ఇ ఓ సౌగట్ ఒక ప్రకటనలో తెలిపారు .ఇటీవల నగరంలో జరిగిన ఇండియన్ వెజిటెబుల్ ఆయిల్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సదస్సులో గోద్రెజ్ ఆగ్రోవెట్‌లో (జీఏవీఎల్) భాగమైన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ (ఓపీపీ)పై సమావేశం జరిగిందని అన్నారు . "ఆయిల్ పామ్‌పై చాలా అపోహలు ఉన్నాయి అని వాటి గురించి తెలియచేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం నుంచి రైతుల ఆదాయం వరకు, మరింత ఎక్కువ నీటిని వినియోగించడం గురుంచి చర్చించినట్లు తెలిపారు . ఒక పరిశ్రమగా, అంతా కలిసి ఈ అపోహలను పారద్రోలాల్సిన బాధ్యత మనపై ఉంది" అని సదస్సులో పాల్గొన్న సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్‌లో భాగమైన ఆయిల్ పామ్ బిజినెస్ సీఈవో సౌగత నియోగి తెలిపారు.



డొంకరోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం గొల్లమూడి గ్రామం-నందలూరు డొంక రోడ్డు గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు బురద కొయ్యగా మారి రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గొల్లమడి గ్రామ టిడిపి అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు సొంత నిధులతో డొంక రోడ్డు మరమత్తు పనులు చేపట్టడం పట్ల పలువురు హర్షం వెళ్ళబుచ్చారు. 2014 టిడిపి హయాంలో రైతుల ఇబ్బందులు దష్ట్యా డొంక రోడ్డు కు నిధులు శాంక్షన్ అయింది.గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాలుగా దంకర్ రోడ్డు మరమతు పనులకు నోచుకోలేదు. డొంక రోడ్డు బురద కయ్యగా మారి రైతులు నడవలేక నానా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు గాడిపత్రి శ్రీనివాసరావు మరమత్తు పనులకు చేపట్టడంతో పలువురు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కుల ధృవీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన త్వరితగతిన పూర్తి కావాలని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సుమోటో వెరిఫికేషన్ ఆఫ్ క్యాస్ట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ జారీ అంశంపై గురువారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సుమోటో కుల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియకు ముందుగా చేపట్టే వెరిఫికేషన్ ప్రక్రియను వీఆర్వోలు పూర్తి చేయాలన్నారు. విజయవాడ వెస్ట్, నార్త్ మండలాల పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన పెండింగ్ ఎక్కువగా ఉన్నాయన్నారు. విఆర్ఓ లాగిన్ లో పెండింగ్లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వీఆర్వోలు ఆయా పౌరుల ఇళ్లకు క్షేత్రస్థాయిలో వెళ్లి విచారణ జరిపి అర్హత ఉన్నవారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేసేలా తహసిల్దార్ల కు సిఫార్సు చేయాలని భూ పరిపాలన శాఖ (సీసీఎల్‌ఏ) ఆదేశించిందన్నారు. వీఆర్వోల ద్వారా పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి కుల దవీకరణ పత్రాలు జారికి సంబంధిత మండల తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. పౌరుల దరఖాస్తులపై వీఆర్వోలు విచారణ జరిపి పై అధికారులకు సిఫార్సు చేస్తే సంబంధిత మండల తహసీల్దార్ ఆమోద ముద్ర వేస్తార ని తదనగుణంగా సర్టిఫికెట్లు జారీ అవుతాయని జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా అన్నారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో బిహెచ్. భవాని శంకర్, తహసిల్దార్లు కిషోర్, శంకర్‌బాబు పాల్గొన్నారు.





డ్రైనేజీల్లో పూడికతీత

ప్రజాశక్తి-విసన్నపేట: విసన్నపేట మండలం తాతకుంట్ల గ్రామం పేరాబత్తుల దళితవాడ నందు ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్న కారణంగా డ్రైనేజీలు ఊడిపోయి నీరు నిల్వ ఉండి దోమలు చేరటం వలన గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులు విష జ్వరాలు చుట్టుప్రక్కల గ్రామాలకు ఎక్కువగా వస్తున్నందున నీరు నిల్వ ఉండకుండా వర్షపు నీరు ప్రవహించడానికి డ్రైనేజీ కాలువలను కూడికలు తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు పరసా సతీష్ కుమార్ టిడిపి నాయకులు పేరాబత్తుల పున్నమయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయశాఖాధికారులు

భూసార పరీక్షలు చేయించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులు భూసార పరీక్షలు చేయించాలని ఉయ్యూరు కీటక శాస్త్ర విభాగము అధికారి సుధారాణి అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని గురజాడ గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు అనుగుణంగా పంటలు వేయాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులతోపాటు పెట్టుబడి వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏడిఏ శ్రీనివాస్, పమిడిముక్కల వ్యవసాయాధికారి గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాదిపై సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వే లో డిపిఎంఓ అబ్దుల్ కుద్దూస్ గురువారం పాల్గొన్నారు. కుట్టు వ్యాధి లక్షణాల గూర్చి డాక్టర్ యశస్విని రోగులకు వివరించారు. ఇంటింటికి వెళ్లి ఎవరికైనా కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నాయో లేవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటాద్రి, సత్యనారాయణ, ఏఎన్ఎం రమాదేవి, ఆశ విజయలక్ష్మి పాల్గొన్నారు.



రోగులకు మాజీ ఎంఎల్ఏ పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ బాణావత్ బాలను మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పరామర్శించారు. బాల అనారోగ్యంతో అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతుండగా రమేష్ బాబు గురువారం వైద్యశాలకు వెళ్లి పాలను పరామర్శించడంతోపాటు ఆసుపత్రిలోని పలువురు రోగులను కూడా ఆయన పరామర్శించారు. రమేష్ బాబు వెంట జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష ,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గుడివాడలో ఆర్కిటెక్చర్ బృందం పర్యటన

ప్రజాశక్తి - గుడివాడ : విజయవాడకు చెందిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నిపుణుల బృందం గుడివాడ పట్టణంలో గురువారం పర్యటించింది. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, రామబ్రహ్మం పార్క్, పురపాలక సంఘ కార్యాలయ సెంటర్, తదితర ప్రాంతాల్లో, మున్సిపల్ అధికారులతో నిపుణుల బృందం పర్యటించింది. అనంతరం పురపాలక సంఘ భవనాలు, నాగవరప్పాడు నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఉన్న సెంట్రల్ డివైడర్‌పై నిపుణుల బృంద సభ్యులు సర్వే నిర్వహించారు. అనంతరం పట్టణ సుందరీకరణకు తీసుకోవలసిన చర్యలపై బంద సభ్యులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బాలసుబ్రమణ్యంకు టౌన్ మ్యాప్ ద్వారా వివరించారు. ఆర్కిటెక్చర్ నిపుణుల బృందం పర్యటన వివరాలను మున్సిపల్ ఇంజనీర్ బి.విజయదుర్గ విలేకర్లుతో మాట్లాడుతూ గుడివాడ అభివద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిపుణుల బృందం పట్టణంలో పర్యటించిందన్నారు. నిపుణుల బృంద సభ్యులు అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత పెద్దు శ్రీకాంత్, డిఈ ప్రవీణ్, ఆర్కిటెక్చర్ నిపుణుల బందం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్కిటెక్చర్ నిపుణులతో చర్చిస్తున్న అధికారులు

వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : నేటితరం విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడే తత్వం, నిబద్ధత, నిజాయితీ వంటి గుణాలను కలిగి ముందుకు సాగాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ విడియాల చక్రవర్తి కోరారు. స్థానిక ఎస్ ఆర్ జి ఇ సి లో మొదటి సంవత్సరం విద్యార్థులకు జరుగుతున్న ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆయన వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైతే బలమైన సంకల్పం, ఒక గోల్ తన మెదడులో ఉంచుతారో వారు మొదటి స్థానాన్ని సంపాదిస్తారని అన్నారు. ప్రణాళిక బద్ధంగా సాగితే అనుకున్నది సాధించగలుగుతామని, మన లక్ష్యాన్ని, మన జీవితాన్ని మంచి మార్గంలో ముందుకు తీసుకుని వెళ్తామని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం. హరికష్ణ క్యాంపస్ ప్లేస్మెంట్స్ గురించి వాటి సాధనకు కావలసిన నైపుణ్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండరామారావు, కోఆర్డినేటర్స్ డాక్టర్ ఎల్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ ఎస్ సురేష్, అధ్యాపక, అధ్యాపేకతర బందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అధ్వానంగా శివరాంపురం రహదారి

ప్రజాశక్తి-మోపిదేవి : నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి అభివద్ధికి నోచుకుని 20 ఏళ్ళు అయి ఉంటుందని శివరాంపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామపంచాయతీ శివారు శివరాంపురం గ్రామం మీదగానె చల్లపల్లి, కళ్ళేపల్లి ప్రధాన రహదారి వెళుతుంది. ఈ రహదారి సంవత్సరాల తరబడి అభివద్ధికి నోచుకోక శివరాంపురం గ్రామం పరిధిలో పెద్దపెద్ద గోతులు ఏర్పడి చెరువును తలపిస్తోంది. ఎక్కడ గొయ్యి ఉందో ఎక్కడ రోడ్డు ఉందో తెలియక వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. శివరాంపురం గ్రామంలో దాదాపు 500 జనాభా నివసిస్తున్నారు. తాము కేవలం ఓట్లు వేసేందుకే పనికివస్తామా... తమ గ్రామాభివృద్ధి పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా ఎన్నికైన ప్రభుత్వమైనా తమ బాధలు పట్టించుకోవాలని వారు వేడుకుంటున్నారు.



గోతులమయంగా ఉన్న రహదారి

జోరుగా తెలంగాణ మద్యం విక్రయం

- అల్లాపురంలో డోర్ డెలివరీ చేస్తున్న వైనం
- పట్టించుకోని పోలీసులు



ప్రజాశక్తి-గన్నవరం : తెలంగాణ మద్యం కావాలా నాయనా.. ఒక్క ఫోన్ కొట్టు.. ఐదు నిమిషాల్లో నీ ముందుకు మద్యం బాటిల్ వచ్చేస్తుంది.. రేటు గురించి అడగవద్దు.. అసలు ధర మీద 100 ఎక్కువే.. అయితే ఆ కిక్కే వేరబ్బా.. ఇది గన్నవరం మండలం అల్లాపురం లో రెండు నెలలుగా తెలంగాణ మద్యం విక్రయిస్తున్న వ్యక్తుల నోట వినిపిస్తున్న మాట. ఈ గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణం లేదు. దావాజీగూడెం పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో ప్రభుత్వ దుకాణం నడుస్తోంది. దానిలో దొరుకుతున్న మందు అంతగా బాగుండడం లేదని, తెలంగాణ ముందు అయితే బాగుంటుందని దావాజీ గూడెం, అల్లాపురం గ్రామాల్లో కొంతమంది ప్రచారం చేశారు. రాత్రి 9 గంటల తర్వాత షాపులు మూసి వేయడంతో స్కూటీ లపై డోర్ డెలివరీ చేసే వ్యక్తులు బయలుదేరుతారు. అదీ తెలంగాణ ముందు అయితే రేటు అడక్కుండా చెల్లించాలి. ఇది లాభసాటిగా ఉండటంతో అల్లాపురం గ్రామంలో ఆరుగురు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై మద్యం బాటిళ్ల డోర్ డెలివరీ చేస్తున్నారని గ్రామంలోని మహిళలు చెబుతున్నారు. రాత్రి 9 గంటల నుండి మొదలైన వీరి వ్యాపారం పగలు 9 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ నుంచి వాహనాల్లో రహస్యంగా మద్యం సీసాలను గ్రామానికి తీసుకువస్తున్నారని అంటున్నారు. రహస్యంగా గడ్డివాముల్లో, పాడుబడిన ఇళ్లల్లో దాచిపెట్టి వ్యాపారం చేస్తున్నారని తెలుస్తోంది. అక్రమంగా తెలంగాణ మద్యం విక్రయిస్తున్న వీరిని పట్టుకునే పోలీసులు కనిపించడం లేదు. గతంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకునేవారు. ఇప్పుడు ఆ బాధ్యతను లా అండ్ ఆర్డర్ పోలీసులకు అప్పగించారు. పోలీస్ కానిస్టేబుల్ లో కొంతమంది మద్యం విక్రయదారుల వద్ద సొమ్ము దండుకుని వదిలేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అలాగే అల్లాపురంలో జోరుగా కోడిపందేలు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పోలీసులను తమ గుప్పెట్లో పెట్టుకుని ఈ వ్యవహారాన్ని సాగిస్తున్నారని అంటున్నారు. అదేమంటే మేం అధికార పార్టీ వాళ్ళం మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరంటూ సమాధానం ఇస్తున్నారని మహిళలు చెప్పారు. కోడిపందాలను ఉదయం 6 గంటల నుంచి ఏడు గంటల లోపు కొనసాగిస్తున్నారు. ఈ పందాల్లో పాల్గొనే వారికి రాత్రివేళనే సమాచారం ఇచ్చి ఉదయాన్నే రప్పిస్తున్నారని అంటున్నారు. ఈ జూదాన్ని ఆపేవారు లేరని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బహుమతులు అందిస్తున్న స్కూల్ యాజమాన్యం

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. గురువారం మేరీ మాత సెయింట్స్ జన్మదిన సందర్భంగా ఆమె పేరు మీద నిర్వహిస్తున్నటువంటి సెయింట్ ఆన్స్ విద్యాసంస్థలు వివిధ సేవా సంస్థలు సంయుక్తంగా ఓ పండుగ దినంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వారి పేరెంట్స్ ను ఆహ్వానించి వారికి ఆటల పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మెయిలీ థామస్, ప్రిన్సిపాల్ అమలాపుష్పం, వైస్ ప్రిన్సిపాల్ మౌని, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో మురికి నీటి పూడిక తీత పనులు ముమ్మరం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి ఏజెయల్ నరసింహారావు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక చోట్ల మురికి నీరు నిలువ ఉండిపోయాయి. రెల్లి వారి వీధి, ఇందిరా కాలనీలో ఇళ్ల మధ్యలో నిల్వ ఉన్న మురికి నీటిని ఆయిల్ ఇంజిన్ ద్వారా గురువారం తొలగించారు. అలాగే గ్రామంలో అంతర్గత డ్రైనేజీలను శుభ్రపరచి బ్లీచింగ్ చల్లించినట్లు తెలిపారు.

కైకాల సత్యనారాయణకు నివాళి



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : నవరస నట సార్వ భౌముడు కైకాల సత్యనారాయణ జయంతి వేడుకలను కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురు వారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయ సెంటర్లోని కైకాల విగ్రహానికి సేవా సమితి, కళాకారులు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సినీ, కళా రంగానికి చిరస్మరణీయమైన సేవలు అందించిన కైకాలకు పద్మశ్రీ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు నరహరిశెట్టి ప్రసాద్, కళాకారుల సంఘ పెద్దలు నెరుసు చింతయ్య, కాపు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వానికి అమరావతిలో రాజధాని నిర్మాణం కోసం రూ 15వేల కోట్లు అప్పుగా ఇవ్వడం దానికి ప్రభుత్వం అంగీకరించడం ప్రజలను మోసగించడమేనని జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన చట్టం 2014లో పొందుపరచినట్లుగా కొత్తగా ఏర్పడిన ఏ రాష్ట్రానికి అయినా ట్యాక్స్ ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉంటుందని అయితే ఆంధ్ర రాష్ట్రానికి ఇప్పటివరకు టాక్స్ ఇన్సెంటివ్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా గురించి గానీ కడప స్టీల్ ఫ్యాక్టరీ, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ గురించి గానీ ప్రస్తావనే లేదన్నారు. కాగా పోలవరం నిర్మాణానికి సంబంధించి ఎప్పటిలోగా పూర్తి చేస్తారనేది స్పష్టత లేదని తెలిపారు.



మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపు అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలో 2003వ సంవత్సరం నుంచి మధ్యాహ్నం భోజన కార్మికురాలుగా చేస్తున్న పద్మను టిడిపి నాయకులు టీచర్లపై ఒత్తిడి తీసుకొచ్చి తొలగించడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం హైస్కూల్ వద్దకు వెళ్లి మధ్యాహ్నం భోజన కార్మికురాలు పద్మ, ఉపాధ్యాయులతో వారు మాట్లాడారు. స్థానికంగా ఉన్న ఉపాధ్యాయుడు గోపాల్‌రావు టిడిపి వాళ్లు అధికారంలోకి వచ్చారు ఇప్పుడు వారిని పెట్టుకుంటామనడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. తక్షణమే ఉపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికురాలు పద్మను కొనసాగించాలని, దీనిపై ఎంఈఓ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పజ్జూరి సాయి, పద్మ పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ నైపుణ్య అభివద్ధి సంస్థ ఏపీ ఎస్ ఎస్ డి సి సహకారంతో కళాశాల పూర్వ విద్యార్థులతో కలిసి ఈ మేళాను నిర్వహిస్తున్నామని 17 ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయి అన్నారు. మైలవరం పరిసర ప్రాంతాల్లోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 6305004318 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

28న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈనెల 28వ తేదీ ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మానవసేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్ కుమార్ తెలి పారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు, టుడి ఎకో, ఇసీజీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, కేన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశ వర్కర్ జానీబీకి నివాళి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: దొనబండ ఆశ వర్కర్ షేక్ జానీబీ భౌతికకాయాన్ని ఇబ్రహీంపట్నం ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇబ్రహీంపట్నం మండలం దోనబండ గ్రామం లో గత 20 సంవత్సరాల క్రితం నుంచి ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న షేక్ జాన్ బీ (58) అనారోగ్యంతో దొనబండలో మృతిచెందారు. జాన్‌బీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు.



31 వరకే దరఖాస్తులకు గడువు

- **ఇగ్నో రీజనల్ డైరెక్టర్ శర్మ**



ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇగ్నో రీజనల్ సెంటర్ విజయవాడ ప్రాంతీయ కేంద్రం ఆధ్వర్యంలో జూలై 2024 సెషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జూలై 31 చివరితేదీ అని ప్రాంతీయ కేంద్రం సంచాలకులు డాక్టర్ డి.ఆర్.శర్మ చెప్పారు. గురువారం వన్ టౌన్ కొత్తపేటలోని ఇగ్నో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రాంతీయ కేంద్రం పరిధిలో 15 జిల్లాలకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ కేంద్రం పరిధిలో 12 అధ్యయన కేంద్రాలు పనిచేస్తున్నాయని, అలాగే 44 మాస్టర్ డిగ్రీ, 24 డిగ్రీ, 46 డిప్లోమో, పిజి డిప్లొమా, 60 సర్టిఫికెట్ కోర్సులు అందచేస్తున్నామన్నారు. మొత్తం 246 కోర్సులు అందచేస్తున్నామన్నారు. అలాగే నూతనంగా ఎంఎ భగవద్గీత కోర్సు ఎంబిఎ కన్స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ అండ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, లాజిస్టిక్స్ అండ్ సప్లయి చైన్మేనేజ్మెంట్, ఎజిఎన్ బిజినెస్ మేనేజ్ మెంట్, ఎంఎ అప్లయెడ్ ఉర్దూ ప్రారంభించామన్నారు. నర్సరీ పిల్లలకు బోధించే విజి డిప్లొమా ఇన్ ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ కూడా ప్రారంభించినట్లు చెప్పారు. మొత్తంగా 13 కొత్త కోర్సులను ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఎంఎ సైకాలజీ, కౌన్సిలింగ్ మరియు ఫ్యామిలీథెరపీ వంటి కోర్సులకు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డైరక్టర్లు డాక్టర్ కె. సుమలత, బి.ప్రసాదబాబు తదితరులు పాల్గొన్నారు.

మంచినీరు సరఫరా చేయాలి : సత్యబాబు


ప్రజలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని గొల్లపాలెం గట్టు, మహంతిపురం జమాల్ వీధి తదితర ప్రాంతాలలో 50వ డివిజన్ కార్పొరేటర్ సత్యబాబు గురువారం ప్రజా సమస్యలు తెలుసు కొనుటకు పర్యటన నిర్వహించారు. స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు ఫిర్యాదులు స్వీకరించగా మంచి నీరు రంగు నీరు సప్లై అవుతున్నదని, దాని నివారణకు వెంటనే స్కవర్ పాయింట్లు వద్ద ఉన్న వేస్టేజీ తొలగించుటకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే వాటర్ పైపులు డ్రైనేజీ కల్వర్టుల వద్ద ఉన్న లీకేజీలను కూడా నివారించుటకు తగు చర్యలు చేపట్టాలని, డివిజన్లో పాడైన బోరింగ్ పంపులను వెంటనే రిపేర్లు చేపట్టాలని, ఈ ప్రాంతంలో వీధిలైట్లు రిపేర్లు చేపట్టాలని ,శానిటేషన్ సమస్యను పరిష్కరించాలని నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు.



దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి అనగాని

ప్రజాశక్తి-వన్‌టౌన్

ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శ్రీ అమ్మవారి దర్శనార్థం గురువారం ఆలయానికి రాగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వారికి అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదము, చిత్రపటంను అందజేశారు.

గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మరియు గ్రామాల్లో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వనరుల కేంద్రం విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పథకం కింద మూడు సార్లు శిక్షణా తరగతులు ఉంటాయని, మొదటి శిక్షణ కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తన శుద్ధి చేసుకొని వాడటం వల్ల ఉపయోగం ఉంటుందని తెలియజేశారు. నారు మడులలో పాటించవలసిన సస్యరక్షణ పద్ధతులు అవలంబించడం వలన ప్రధాన పొలంలో కలిగే లాభాలను తెలియజేశారు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి ఆధ్వర్యంలో వాతావరణ ఆధారంగా పంటల సాగు, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా నేలలో కర్బన పదార్థాన్ని పెంచుకోవడానికి జనుము, జీలగా, పిల్లి పెసర వంటి పంటలను పెంచి కలియ దున్నటం ద్వారా హ్యూమస్ తయారై రైతు వేసిన రసాయన ఎరువులు మొక్కకు సంపూర్ణంగా అందడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా కూడా రైతు ఖర్చు తగ్గించు కోవచ్చని తెలిపారు. వేప, గానుగ ఆకులతో చేసిన కషాయాలను జీవ



నియంత్రణ పద్ధతులైన సుడోమోనాస్, ఫ్లోరసెన్స్, ట్రైక్రో డెర్మావిరిడి వాడకం ను కూడా అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సరళిని మార్చుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మాధవి లత ఏడిఏ మనీషా మండల వ్యవసాయ అధికారిణి డి శైలజ, ఏవో టెక్నికల్ ఆర్ వాసుదేవ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు విఆర్‌ఒలు సస్పెన్షన్

ప్రజాశక్తి-మైలవరం

మండలంలో ఇద్దరు విఆర్‌ఒలను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ నుండి ఉత్తర్వులు అందినట్లు మైలవరం తహసిల్దార్ కార్యాలయ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చంద్రాలలో వీఆర్వోగా పనిచేస్తున్న ఇమ్మానుయేలు, గణపవరం విఆర్‌ఓగా పనిచేస్తున్న షేక్ ఈసూబు మట్టి నిల్వలకు సంబంధించి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకపోవడంతో సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. గణపవరం, చంద్రాల గ్రామాలకు ఇన్చార్జి విఆర్వోగా సింహాద్రిని నియమించినట్లు తెలిపారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వెల్ఫేర్ స్టాంప్ డ్యూటీ 60 రూపాయలుగా ఉన్నపుడు అడ్వకేట్ బెనిఫిట్స్ 4 లక్షలు ఇచ్చారని కానీ అదే వెల్ఫేర్ స్టాంప్ డ్యూటీ 250 రూపాయలు అయిన తర్వాత కూడా బెనిఫిట్స్ 4 లక్షలుగా కొనసాగించడం అత్యంత హేయమని కావున వెంటనే అడ్వకేట్ బెనిఫిట్స్ 25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇవి జగన్నాధరావు, జంగా నరసరాజు, కరణం నరసింహరావు, శ్యామల నరసింహ రెడ్డి, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, వై ధనుంజయ, జి లక్ష్మి నారాయణ ఏం కష్ణయ్య, శ్రీనివాస గౌడ్, ఏం ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, పూల నాగరాజు, అర్ ప్రసాద్, డి నాగేశ్వరావు, బిక్షమయ్య, చిన్న గాంధీ, శ్రీనివాసవి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: భారత న్యాయ శిక్షాస్మతిలో కొత్తగా అమలులోకి తీసుకువచ్చిన బిఎన్ఎస్ఎస్, బిఎన్ఎస్ కొత్త సెక్షన్లను నిలిపివేయాలని కోరుతూ తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు గురు వారం విధులు బహిష్కరించారు. కష్ణాజిల్లా బార్ కౌన్సి ల్ పిలుపుమేరకు గురువారం నూతన చట్టాలను నిలు పుదల చేయాలని తిరువూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాకధాని లక్ష్మీనారాయణ, షేక్ గౌసుద్దీన్, న్యాయవా దులు సంకురాత్రి జనార్ధనరావు, బిఎల్ గణేష్ సింగ్, ఎం రామ మోహన్ రాజు, మేకల నాగేంద్రప్రసాద్, అత్తు లూరి శ్రీనివాసరావు, భాస్కరరావు, కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, ఏ అంజన్ రెడ్డి, మేకలరవి, సిహెచ్ రాజేంద్ర బాబు, నల్లపాటి సుబ్బారాయుడు, రావూరి నాగరాజు, జి భాస్కరరావు, కనపర్తి రాంబాబు, పినపాటి నరస య్య, భూక్య రామారావు, సునీల్ పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...


తిరువూరులో...